పాఠశాలకు వాటర్ కూలర్ బహూకరణ

విశాలాంధ్ర-పీసీపల్లి : మండలంలోని నేరేడుపల్లి గ్రామానికి చెందిన చవడం రవి దివాకరపురం పాఠశాలకు రూ 10 వేల రూపాయల విలువ చేసే వాటర్‌ను బహూకరించారు. వీరిని మండల విద్యాశాఖ అధికారి ఆర్ శ్రీనివాసులు ప్రత్యేకంగా అవనందించారు. పాఠశాలల అభివృద్ధికి దాతలు చేయూత నందించడం ఆనందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సిహెచ్ అరుణ ఉపాధ్యాయులు పాఠశాల చైర్మన్ మల్లికార్జున శ్రీ వేణి టీ వెంగళ్‌రెడ్డి అంగన్వాడీ టీచర్ బుజ్జమ్మ గ్రామస్తులు సుదర్శనం ఏడుకొండలు విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
ప్రకాశం జిల్లా

గడపగడపకి సంక్షేమ ఫలాలు : ఎమ్మెల్యే బుర్రా

విశాలాంధ్ర-పీసీపల్లి : పెదచెర్లోపల్లి మండల పరిధిలోని గుదేవారిపాలెం గ్రామ సచివాలయ పరిధిలోని చింతలపాలెం పెద ఇర్లపాడు సచివాలయ పరిధిలో మెట్లవారిపాలెం గ్రామాలలో శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కనిగిరి శాసనసభ్యులు బుర్రా మధుసూదన్ యాదవ్ పాల్గొని మాట్లాడుతూ గడపగడపకు సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. అనంతరం గడపగడపకు వెళ్లి ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందుతున్న తీరుపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ చెరుకూరి సతీష్ కుమార్ జడ్పిటిసి పెద్దిరెడ్డి లక్ష్మీకాంతం ఓకే రెడ్డి మండల కన్వీనర్ గోపవరపు బొర్రారెడ్డి సచివాలయాల కన్వీనర్ శీలం సుదర్శన్ ఎంపిటిసిలు మండలం ముఖ్య నాయకులు రేగుల బాలయ్య సచివాలయ సిబ్బంది వాలంటీర్లు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

గుండ్లకమ్మ గేట్లకు మరమ్మతులు వెంటనే చేయాలి

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : గుండ్లకమ్మ గేట్లు మరమ్మత్తుల పనులను వెంటనే పూర్తి చేయాలని రైతు సంఘం నాయకులు పోకూరు వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. మండలంలోని చేకూరుపాడు గ్రామానికి శుక్రవారం విచ్చేసిన జిల్లా డిప్యూటీ కలెక్టర్, మండల తహశీల్దార్ సృజన కుమార్లకు మండల రైతు సంఘం నాయకులు గుండ్లకమ్మ గేట్లు మరమ్మతల విషయమై వినతిపత్రం వేయడం జరిగింది. రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ గుండ్లకమ్మ గేటు మరమ్మత్తులు పనులు వెంటనే పూర్తి చెయ్యాలి అన్నారు. నీటిపారుదలకు ఆటంకంగా కాలువలో పెరిగిన తూటు జమ్ము చర్ల చెట్లను తొలగించాలన్నారు. అలాగే కాలువలు కొరవ పనులను పూర్తి చేసి పంట భూములకు వెంటనే నీరు అందించారు అన్నారు. గుండ్లకమ్మ పరిధి రైతులను పూర్తిగా ఆదుకోవాలని కోరారు. పొందినేని పరమే శ్వరరావు, వీరాంజనేయులు, ప్రభాకర్, రామారావు ఉన్నారు.

ఏకలవ్య మోడల్ స్కూల్‌లో వైద్యశిబిరం

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : సీజనల్ వ్యాధులపై విద్యార్థులకు అవగాహన కల్పించి, పరిసరాల పరిశుభ్రత పై చింతల వైద్యాధికారి డాక్టర్ యాగ్నిక్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చింతల పరిధిలోని దోర్నాల మండలం తిమ్మాపురం గ్రామంలో గల ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ నందు పిల్లలకు కళ్ళ కలక ఉన్నది, అని ప్రధానోపాధ్యాయుడు ద్వారా తెలుసు కొని వైద్య సిబ్బంది అక్కడకు చేరుకొని 35 మంది పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించి,మందులు పంపిణీ చేయడం జరిగింది. మరియు విద్యార్థులు అందరికీ సీజనల్ వ్యాధుల మీద అవగాహన పరిసరాల పరిశుభ్రత గురించి వివరించడం జరిగినది.ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చింతల వైద్య అధికారి డాక్టర్ యాగ్నిక్, ప్రధానో పాధ్యాయులు జోబు, సిహెచ్‌ఓ మంత్రు నాయక్, ఎంపీహెచ్ఎస్ ఫిమేల్ అన్నపూర్ణమ్మ, మరియు పద్మావతి ఏఎన్ఎం వాలీబాయి, ఎంఎల్‌హెచ్‌పి రాజకుమారి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో గూడూరి

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : దోర్నాల పట్టణంలోని బొగ్గరపు కళ్యాణమండపంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కడిమెట్ల శ్రీనివాస్ యాదవ్ కుమార్తె వివాహ వేడుకల్లో శుక్రవారం పాల్గొని నవ వధూవరులను ఆశీర్వదించిన యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు, మండల కన్వీనర్ ఎరువ మల్లి కార్జున్‌రెడ్డి, దేసు నాగేంద్రబాబు, ఈదర మల్లయ్య దొడ్డ శేషాద్రి, రావిక్రింది సుబ్బరత్నం, బట్టు సుధాకరరెడ్డి, చంటి, కొప్పుల వెంకటసుబ్బారెడ్డి, షేక్ మాబు, షేక్ సమ్మద్, చంటి, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

అసత్య ఆరోపణలను మానుకో పెద్దిరెడ్డి



విశాలాంధ్ర-కొనకనమిట్ల : పెద్దిరెడ్డి సూర్య ప్రకాష్‌రెడ్డి మీరు నాపై చేసిన నిరాదరణమైన ఆరోపణలను మానుకోవాలని మాజీ ఎంపీపీ ఉడుముల రామ నారాయణరెడ్డి అన్నారు. గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సూర్య ప్రకాశ్‌రెడ్డి మీరు ఎవరు ఏ ఊరు నాయకుడు ఎక్కడి నుంచి వచ్చావు కూడా తెలియదు. పొదిలిలో సొసైటీకి సంబంధించిన స్థలాన్ని ఆక్రమించుకొని ఇల్లు నిర్మించు కున్నారని నాపై మీరు చేసిన ఆరోపణలను నీకు దమ్ము ధైర్యం ఉంటే నిరూపించుకోవాలని సవాల్ విసిరారు మండలంలో వైసీపీలో గ్రూపులో ఉన్నావని కూడా ఏదేదో మాట్లాడారు. ఎక్కడ ఏ ఊర్లో గ్రూపులో ఉన్నారు. చూపించగలవా నిరూపించగలిగితే బహిరంగ చర్చకు రావాలని అన్నారు. వైసిపి నాయకులపై సూర్యప్రకాశ్‌రెడ్డి చేస్తున్న అసత్య ఆరోపణలను జిల్లా స్థాయి రాష్ట్రస్థాయి వైసీపీ నాయకులు పరిశీలించి పెద్దిరెడ్డి పై తగిన చర్యలు తీసుకోవాలని రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మురళీకృష్ణ జడ్పిటిసి సభ్యుడు ఏడుకొండలు గనివానిపాడు సర్పంచి పాలూరి లక్ష్మీ సాంబ వెంకటేశ్వర్లు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

సీపీఐ బస్సు యాత్రను జయప్రదం చేయండి

జిల్లా కార్యదర్శి నారాయణ పిలుపు

విశాలాంధ్ర-మార్కాపురం : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, 'దేశాన్ని కాపాడండి రాష్ట్రాన్ని రక్షించండి' అనే గొప్ప నినాదంతో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) అధ్వర్యంలో చేపట్టిన బస్సు యాత్రను జయప్రదం చేయాలని అ పార్టీ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ నెల 28వ తేది మార్కాపురం రానున్న బస్సు యాత్రను విజయవంతం కోరుతూ డివిజన్ సిపిఐ ముఖ్య కార్యకర్తల సమావేశం శుక్రవారం స్థానిక పూల సుబ్బయ్య శాంతి భవన్‌లో జిల్లా ఏపి రైతు సంఘం అధ్యక్షుడు దేవేండ్ల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. నారాయణ మాట్లాడుతూ బస్సు యాత్ర ఈ నెల 17వ తేది ప్రజల హర్షధ్వానాల మధ్య విశాఖపట్నంలో ప్రారంభమైందని, సెప్టెంబరు 28న తిరుపతిలో జరుగు బహిరంగ సభతో ముగుస్తుందని అన్నారు. అందులో భాగంగా బస్సు యాత్ర పశ్చిమ ప్రాంత కేంద్రమైన మార్కా పురం పట్టణానికి ఈ నెల 28వ తేదీన చేరుకుంటుందని, ప్రదర్శన అనంతరం జరుగు బహిరంగ సభకు పెద్ద ఎత్తున ప్రజలను సమీకరించాలని పిలుపునిచ్చారు. లాభాలతో నడుస్తూ దేశ ప్రజలకు విశిష్ట సేవలు అందిస్తున్న వివిధ ప్రభుత్వ రంగ సంస్థలైన ఎల్ఐసి, బిఎస్ఎన్ఎల్, గంగవరం పోర్టు, ముఖ్యంగా రైల్వేలను, హిందూస్తాన్ పెట్రోలియం కెమికల్స్, పోస్టల్‌తో పాటు ఇతర ప్రభుత్వ శాఖలను నష్టాల బాట చూపుతూ అంబానీ, అధానిలకు కారు చౌకగా విక్ర యిస్తూ మోడి ప్రభుత్వం లక్షల కోట్ల రూపాయల ప్రజా సంపదను దుర్వినియోగం చేస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. గత 70 సంవత్సరాల కాలంలో ఎన్నడూ లేని విధంగా నిత్యవసర వస్తువులు, పెట్రోల్ డీజిల్ ధరలు గణనీయంగా పెరిగాయని, దీంతో సామాన్య ప్రజలు అనేక ఆర్థిక ఇబ్బం దులను ఎదుర్కొం టున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఒకవైపు దేశంలో నిరుద్యోగం రోజుకు పెరిగి పోతుండగా మరోవైపు ప్రభుత్వ రంగ సంస్థలను రోజు రోజుకు మూసి వేస్తుండడంతో అందులో పని చేస్తున్న లక్షలాది మంది కార్మికులు జీవనోపాధి కోల్పోయి రోడ్డున పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అభివృద్ధి కార్యక్రమాలను పూర్తిగా పక్కన పెట్టారని కేవలం బటన్ నొక్కి సంక్షేమ ఫలాలను అందించి తద్వారా ఓట్లు రాబట్టుకునేందుకు మాత్రమే పని చేస్తున్నట్లుగా ఉందని విమర్శించారు. ప్రజా వ్యతిరేక విధానాల వలన అన్ని వర్గాల ప్రజలు తీవ్ర అసంతృప్తితో వున్నారని, వీరికి వచ్చే ఎన్నికల్లో గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారని సిపిఐ జిల్లా కార్యదర్శి నారాయణ హెచ్చరించారు. ఏఐటీయుసి జిల్లా అధ్యక్షులు ఎస్.కె యాసిన్ మాట్లాడుతూ వెనుకబడిన ప్రాంతమైన మార్కాపురం డివిజన్ ప్రజలకు ఏకైక ఆధారమైన పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణ పనులను నేటికీ పూర్తి చేయకపోవడం అత్యంత దారుణమని విమర్శించారు. నియోజక వర్గ సిపిఐ కార్యదర్శి అందే నాసరయ్య మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం పెద్ద ఎత్తున ఉద్యమించాలని పిలుపునిచ్చారు. జిల్లా ఏఐటి యుసి కార్యదర్శి ఎస్ కె కాసిం, మార్కాపురం పట్టణ పార్టీ కార్యదర్శి చిత్తారి పెద్దన్న, త్రిపురాంతకం, దోర్నాల, పొదిలి, కొనకనమిట్ల, గిద్దలూరు మండలాల పార్టీ కార్యదర్శులు బాణాల రామయ్య, పి.తిరు మలయ్య రత్నం, కొండయ్య, వి.జోసఫ్, రైతు సంఘం నాయకలు జక్కా అంకయ్య తదితరులు పాల్గొన్నారు.

కనిగిరిలో.. రాష్ట్రంలో జరుగుతున్న అరాచక పాలన గురించి ప్రజలను చైతన్య పరచడానికి, ప్రజలను మేలు కొలుపటానికి సిపిఐ రాష్ట్రాన్ని రక్షించండి దేశాన్ని కాపాడండి అనే నినాదంతో బస్సు యాత్ర చేపట్టడం జరిగిందని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ఉద్యోగ, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ 29న కనిగిరిలో జరిగే భారీ ర్యాలీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. శుక్రవారం కనిగిరి, దర్శి నియోజకవర్గాల సిపిఐ ముఖ్య కార్యకర్తల సమావేశం శుక్రవారం దర్శి చెంచయ్య భవన్లో దర్శి నియోజకవర్గ కార్యదర్శి ఎం రమేష్ బాబు అధ్యక్షతన సమావేశం జరిగింది. సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై రవీంద్రబాబు, సయ్యద్ మౌలాలి, సయ్యద్ యాసిన్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు బ్రుంగి సుబ్రహ్మణ్యం, జిపి రామారావు, షేక్ గులాం హుస్సేన్, పోతుల ప్రభాకర్, మస్తాన్ రావు, కూరేటి బాలయ్య, జూపల్లి కోటేశ్వరరావు, కల్లూరి చిన్న ఆంజనేయులు, రమేష్ బాబు, డిఎస్పీఎస్ జిల్లా కార్యదర్శి పందిటి మోహన్, సునీత, మీరావాలి, పవన్ కళ్యాణ్, ఇఫ్రాస్ తదితరులు పాల్గొన్నారు.

జీవనోపాదులు పెంపొందించుకునే వారికి రాయితీ రుణాలు

విశాలాంధ్ర-ముండ్లమూరు : జీవనోపాదులు పెంపొందించుకునే వారికి ప్రభుత్వం రాయితీపై రుణాలు అందజేసేందుకు సిద్ధంగా ఉన్నామని దర్శి నియోజకవర్గ ప్రత్యేక అధికారి రజనీకాంత్ అన్నారు. స్థానిక వైయస్సార్ కాంతి పదం కార్యాలయంలో శుక్రవారం గ్రామ సంఘ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఆసక్తి ఉన్న వ్యాపారాలలో అభివృద్ధి పెంపొందించేందుకు రెండు లక్షల నుండి 20 లక్షల వరకు రుణాలు ఇస్తామన్నారు. యూనిట్లు ఏర్పాటు చేసుకునేవారు డైరీ యూనిట్లు, కోళ్ల ఫారాలు, నాలుగు చక్రాల వాహ నాలు, ఆయిల్ తీసే గానుగలు, మిల్క్ చిల్లింగ్ సెంటర్ ఏర్పాటు చేసుకున్నట్లయితే రుణాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఏరియా కోఆర్డినేటర్ వసుంధర దేవి, ఏపీఎం ఎం హనుమంతరావు, పాల వెల్లువ ఏపిఎం సుబ్బారావు, సీసీలు మోహనరావు, గురవయ్య, డేవిడ్, అకౌంటెంట్ మార్తమ్మ, సంఘాల మహిళలు పాల్గొన్నారు.

నేడు మాజీ సైనికుల సమావేశం

విశాలాంధ్ర-కొమరోలు : స్థానిక మాజీ సైనికుల కార్యాలయంలో శనివారం ఉదయం 10 గంటలకు మాజీ సైనికుల సమావేశం నిర్వహిస్తున్నట్లు మాజీ సైనికుల సంఘం అధ్యక్షులు ఎ రామకృష్ణారెడ్డి శుక్రవారం ఒక ప్రకట నలో తెలిపారు. మాజీ సైనికుల భవనం నిర్మించుట, ఇళ్ల స్థలాల గురించి చర్చించడం జరుగు తుందని తెలిపారు.

పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన చైర్మన్ అబ్దుల్ గఫార్

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని చింతలపాలెం ఎస్సీ కాలనీ అంగన్వాడి కేంద్రం, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రంలో హాజరు తక్కువగా ఉండడాన్ని గమనించిన మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ ఆయా ద్వారా పిల్లలందరూ అంగన్వాడీ కేంద్రానికి వచ్చేలా చర్యలు తీసుకోవాలని అంగన్వాడీ కార్యకర్త శేషమ్మ ను ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రంలో బాలింతలు గర్భవతులకు, చిన్నారులకు అందజేస్తున్న పౌష్టి కాహారాన్ని పరిశీలించారు. చిన్నారులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ గఫార్ చిన్నారులకు పాఠశాలలో చిన్నారులతో కలిసి మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి, రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు.

జగనన్న కాలనీలను ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలోని వేముల గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న జగనన్న కాలనీలను దర్శి ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ శుక్రవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి సారథ్యంలో పేదల సొంతింటి కల నెరవేర్చడమే లక్ష్యంగా 31 లక్షల గృహాలను నిర్మించేందుకు కృషి చేస్తున్నారన్నారు. ప్రతిపక్షాలు ఎన్ని కుట్ర కుతంత్రాలు చేస్తున్న లెక్కచేయకుండా పేదల పక్షాన నిలిచి వారి అభివృద్ధికి పాటుపడుతున్న జగనన్నకు మనమందరం అండగా నిలబడదామన్నారు. గ్రామానికి చెందిన సుమారు 20 కుటుంబాల ఇల్ల నిర్మాణం పూర్తి కావడంతో గృహప్రవేశ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిగా హాజరై గృహాలను సందర్శించి ప్రారంభించారు. పేదల పక్షాన నిలబడి వారి అభివృద్ధికి పాటుపడుతున్న ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. ఎంపీపీ సుంకర సునీత బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ జగనన్న ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకున్న కాలనీలకు సిమెంట్ రోడ్లు వేయిస్తానని తెలిపారు. బస్టాండ్ సెంటర్ నుండి జగనన్న కాలనీల వరకు సిమెంట్ రోడ్డు వేస్తానని తెలిపారు. కమ్మవారిపాలెం గ్రామానికి చెందిన బూచేపల్లి కోటిరెడ్డి వన్ టైం సెటిల్మెంట్ కింద ఎమ్మెల్యే చేతుల మీదుగా పట్టామంజూరు చేశారు. వేముల గ్రామానికి చెందిన మహిళలతో జగనన్న ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా అని తెలుసుకున్నారు. ముందుగా రేషన్ డీలర్ గజ్జల రామ ముసలారెడ్డి ఇంటి వద్ద నుండి జగనన్న కాలనీల వరకు డప్పు వాయిద్యాల మధ్య ప్రజల హోరతులు పడుతూ పూలు చల్లుకుంటూ ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ కు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఈ కార్యక్రమంలో దర్శి మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ షకీలా అమిన్ భాష(మిల్లర్ బుజ్జి), వైసీపీ సీనియర్ నాయకులు కుమ్మిత అంజిరెడ్డి, పసుపుగల్లు సొసైటీ అధ్యక్షులు కుమ్మిత వెంకటరెడ్డి, గజ్జల వెంకటరెడ్డి, మోసి రెడ్డి, బయల బైలదుగు కృష్ణ యాదవ్. జే సి ఎస్ కన్వీనర్ మేడికొండ జయంతి, దుగ్గి నేని వెంకటేష్ బాబు, పాలె పోగు డగ్లస్, తాళ్ల ఇంద్రసేనారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా యాదల వివాహ వార్షికోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-పామూరు : వైసిపి మండల యువజన అధ్యక్షులు, పట్టణ ఉప సర్పంచ్ యాదాల వెంకట సాయి కిరణ్, నాగ వైష్ణవి దంపతుల ఏడవ వివాహ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆర్యవైశ్య యంగ్ మాన్ అసోసియేషన్ నగరలో గల తమ నివాస గృహములో వైవి సాయికిరణ్ దంపతులు కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో బీసీ సెల్ నాయకులు చల్లా సుబ్బారావు, పంచాయతీ కార్యదర్శి వి బ్రహ్మానందరెడ్డి, పంచాయతీ జూనియర్ అసిస్టెంట్ రత్నకుమార్, మండల ఉపాధ్యక్షులు యాట రాఘవేంద్ర, వార్డు మెంబర్లు కృష్ణారెడ్డి, పిడుగు శ్రీనివాసులు, షేక్ జిలాని, ఓగూరి కొండలు, షేక్ నాయబ్ రసూల్ ,వాయనేని రాఘవ, గద్దె శేషు, మానం ప్రసాద్, మనం రవి,మద్దెల నవీన్, మద్దెల హరీష్, రాచూరి సురేష్, రాగిపాటి సుధాకర్, యాదాల యూత్ ఫోర్స్ మరియు మిత్ర బృందం యాదాల సాయికిరణ్ దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

రెండు స్టీల్ ట్యాంకులు, విద్యాసామాగ్రి వితరణ

విశాలాంధ్ర-తర్లుపాడు : తర్లుపాడు మండలం, కలుజువ్వలపాడు పంచాయతీలోని లక్ష్మక్క పల్లి గ్రామంలో ఉన్న ఎంపీపీ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ గంగిశెట్టి కిరణ్ కుమార్ జన్మదిన సందర్భంగా త్రాగునీటి సౌకర్యం కల్పించేందుకు రెండు స్టీల్ ట్యాంకులను, రెండు స్టీల్ మగ్గులను, వాటితో పాటు సుమారు మూడు వేల రూపాయలు విలువ చేసే విద్యాసామాగ్రిని విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కసెట్టి వెంకట జగన్ బాబు మాట్లాడుతూ గంగిశెట్టి కిరణ్ కుమార్ జన్మదిన శుభ సందర్భంగా విద్యార్థుల పట్ల చూపిన ఆదరణ, ప్రేమ మరువలేనిది అన్నారు. వాసవి విజన్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు వెలుగులు వెంకటేశ్వర్లు, అధ్యక్షులు గుర్రం రామారావు, జోన్ చైర్ పర్సన్ పోలేపల్లి వెంకట లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు షేక్ అబ్దుల్ సుకుర్, విద్యార్థులు పాల్గొన్నారు.

వివాహ మహోత్సవంలో జడ్పీటీసీ

విశాలాంధ్ర-తాళ్లూరు : జడ్పిటిసి మారం వెంకటరెడ్డి శుక్రవారం దర్శి లో జరిగిన ఒక వివాహ మహోత్సవంలో పాల్గొన్నారు. దర్శి టీచర్స్ కాలనీలో నివాసముంటున్న ఉపాధ్యాయులు మారం హనుమంత రెడ్డి కుమార్తె వివాహ మహోత్సవంలో జడ్పిటిసి మారం వెంకటరెడ్డి పాల్గొన్నారు. పెండ్లి కుమార్తెకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. అనంతరం హనుమంత్ రెడ్డి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దర్శి మున్సిపల్ కౌన్సిలర్ విసి రెడ్డి, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్ రెడ్డి, వెంకట్ రెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : దోర్నాల మండలంలోని కొరపోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని కొర్రపోలు గూడెంలో డాక్టర్ వైయస్సార్ ఆరోగ్యశ్రీ ఉచిత వైద్య శిబిరం శుక్రవారం నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని ఉద్దేశించి డాక్టర్ వైయస్ఆర్ ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ గూడాల్లోని చెంచు గిరిజనులు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం పరుచుకోవాలని కోరారు. ఈ వైద్య శిబిరానికి ఒంగోలు నుండి విజయ నర్సింగ్ హోమ్ వైద్యులు, వెంకట రమణ నర్సింగ్ హోమ్ వైద్యులు పాల్గొని మొత్తం 212 మంది రోగులను పరీక్షించి వారిలో 6 మందిని మెరుగైన వైద్యం కోసం రిఫర్ చేయడం జరిగిందని తెలిపారు. ఇంకా ఈ వైద్య శిబిరంలో డాక్టర్ వైఎస్ఆర్ జిల్లా మేనేజర్ కిరణ్ కుమార్, కొర్రపోల్ సర్పంచ్ మెుద్దు తిరుపతయ్య,హాస్పిటల్ వైద్యాధికారులు డాక్టర్ శంకర్ రెడ్డి, డాక్టర్ లక్ష్మీనారాయణ, టీం లీడర్లు హబ్సిబా, వెంకట్రావు, ఆరోగ్య మిత్రలు మందగిరి చంద్రశేఖర్, దర్శనం రాంబాబు, జనార్ధన్ , ఆశా వర్కర్లు ,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అధికారులు బాధ్యతగా పనిచేయాలి

విశాలాంధ్ర-కొనకనమిట్ల : అధికారులు బాధ్యతగా పనిచేసే ప్రజా సమస్యల పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎంపీపీ మురళీకృష్ణ అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో గురువారం జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో అధ్యక్షత వహించి మాట్లాడారు. అధికారులు సమావేశానికి వచ్చే ముందు పూర్తి సమాచారాలతో సమావేశాలు హాజరు కావాలన్నారు ప్రజలను పదేపదే కార్యాలయాలు చెట్టు తిప్పుకోకుండా వారి సమస్యలు పరిష్కరించాలన్నారు. 60 లక్షలకు పనులు చేస్తే 30 లక్షలు చెల్లింపు చేయడమేమని వీఆర్‌ఏనిరంజన్‌పై వద్దిమడుగు ఎంపీటీసీ సభ్యుడు ధ్వజమెత్తారు. నిధులు లేకుండా పంచాయతీల్లోని క్లాస్ మిత్రులకు జీతాలు ఎలా చెల్లించాలని మండల పరిషత్ ఉపాధ్యక్షుడు మెట్టు వెంకట్రెడ్డి ఈఓఆర్డి జనార్ధన్ నిలదీశారు మూడు నెలల క్రిందట మార్కాపురంలో జరిగిన స్పందన కార్యక్రమంలో కలెక్టర్ వారికి ఇండ్ల స్థలాల మంజూరు కోసంబచ్చల కొరపాడు గ్రామానికి చెందినఎస్సీ కాలనీలోని పలువురికి ఇండ్ల స్థలాలు పట్టాలు ఇవ్వాలనిఅర్జీ ఇచ్చి ఉండగా వాటికి పట్టాలి ఇంతవరకు ఇవ్వలేదని వెంకట్ రెడ్డి అసహనం వ్యక్తం చేశారు జడ్పిటిసి సభ్యుడు ఏడుకొండలు మాట్లాడుతూ సమావేశాలకు ముందుగా ప్రజాప్రతి నిధులకు సమాచారం ఇవ్వాలని అధికారులకు సూచించారు.

మూడు నెలలకు ఒకసారి జరిగే మండల పరిషత్ సర్వసభ్య సమావేశాలకు గైర్హాజరైన అధికారులపై చర్యలు తీసు కుంటామని హెచ్చరించారు. ఎంఈఓ 2 బి నరసిం హారావు ఏపిఎం గోపాలకృష్ణ వైద్యాధికారి పృథ్వీరాజ్ ఏపీవో బిలియన్ రావు విద్యుత్ రామకృష్ణ, అంగన్వాడీ సూపర్వైజర్లు వారి శాఖలపనితీరుపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఈవోఆర్‌డి జనార్ధన్ ఎంపీటీసీ సభ్యులు సర్పంచులు అధికారులు పాల్గొన్నారు.

పొన్నూరుకి విశ్వనట చక్రవర్తి ఎస్వీ రంగారావు పురస్కారం

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : పద్మశ్రీ ఘంట సాల, మొవ్వ సీతారామయ్య-బసవమ్మ సేవా సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 20వ తేదీ ఆదివారం సాయంత్రం 6 గంటలకు సివిఎన్ రీడింగ్ రూమ్‌లో నిర్వహిస్తున్న సినీ సంగీత విభావరి, ఎస్వీఆర్, ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలలో ప్రకాశంజిల్లా రచయితల సంఘం అధ్యక్షులు, సుమధుర సాహితీభూషణ పొన్నూరు వేంకట శ్రీనివాసులకు విశ్వనట చక్రవర్తి ఎస్వీ రంగారావు పురస్కారం ప్రదానం చేస్తున్నట్లు సంస్థ అధ్యక్షులు మొవ్వ నాగేశ్వరరావు ప్రకటించినట్లు ప్రరసం ప్రధాన కార్యదర్శి యత్తప్ప కొండారెడ్డి, కోశాధికారి కె.వి.రమణారెడ్డి తెలిపారు. సాహిత్య రంగంలో మూడు దశాబ్దాలకు పైగా విశేషమైన కృషి చేస్తూ చిత్రకారుడిగా, నటుడిగా, వ్యాఖ్యాతగా, ఉపన్యాసకుడిగా, కవిగా, రచయితగా, ఆధ్యాత్మిక ప్రవచన కర్తగా బహుముఖ ప్రజ్ఞను ప్రదర్శిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఉత్తమ వ్యాఖ్యాతగా ఉగాది పురస్కారాన్ని, తెలుగు భాషకు చేస్తున్న విశేషమైన కృషికి గుర్తింపుగా రాష్ట్ర ప్రభుత్వం నుంచి గిడుగు విశిష్ట భాషా సేవా పురస్కారాన్ని అందుకోవడమే కాకుండా జిల్లాలో తెలుగు భాషా వికాసానికి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్న ందుకు గుర్తింపుగా స్వర్ణకం కణంతో, రజిత కిరీటంతో సత్కరించబడిన పొన్నూరు శ్రీనివాసులుకు తెలుగు చిత్ర సీమలో విభిన్నమైన పాత్రలకు ప్రాణ ప్రతిష్ఠ చేసిన విశ్వనట చక్రవర్తి ఎస్వీ రంగారావు పురస్కారం ప్రకటిండంపట్ల హర్షాన్ని వ్యక్తం చేశారు. ప్రకాశం జిల్లా రచయితల సంఘం సభ్యులు పాలూరి శివప్రసాద్, కేస్వీ ప్రసాద్, మూడమంచు వెంకటేశ్వర్లు, పడలి రాధాకృష్ణ, అక్షర సాహితీ సమితి అధ్యక్షులు ఎంవిఎస్ శాస్త్రి, ముస్లిం రచయితల సంఘం అధ్యక్షుడు షేక్ మహబూబ్ జాన్, విశ్వ కళాభారతి అధ్యక్షులు నాదెండ్ల జ్వాలా ఉమామహేశ్వర శర్మ, బాలు కళా సమితి అధ్యక్షులు పోలవరం అజయ్ బాబు తదితరులు అభినందనలు తెలిపారు.

విద్యుత్ సబ్‌స్టేషన్ పరిశీలన

విశాలాంధ్ర-ముండ్లమూరు : ముండ్లమూరులో గల విద్యుత్ సబ్‌స్టేషన్ విద్యుత్ టెక్నికల్ డైరెక్టర్ బి జయభారతిరావు శుక్రవారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ విద్యుత్ సబ్‌స్టేషన్ మరమ్మతులు ఏమైనా ఉంటే ఎప్పటికప్పుడు పూర్తిచేసి మెరుగైన విద్యుత్ సరఫరా చేయాలని సూచించారు. మండలంలోని ఉల్లగల్లులో నూతనంగా విద్యుత్ సబ్‌స్టేషన్ మంజూరు అయిందని అందుకుగాను అవసరమైన స్థలాన్ని పరిశీలించారు. అదేవిధంగా ముండ్లమూరులోని సబ్ స్టేషన్ లో సెక్షన్ కార్యాలయానికి ప్రతిపాదన పంపాలని సూచించారు. ఏఈ లాగిన్‌లో ఉన్న సర్వీసులను వెరిఫికేషన్ చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో దర్శి విద్యుత్ ఈఈ ఎస్డి కరీం, ఈ ఈ కార్పొరేషన్ ఆఫీసర్ ఎం వసంతరావు, జేఏఓ బి కృష్ణారెడ్డి, దర్శి డిఈఈ కే పిచ్చయ్య, దర్శి టౌన్ ఏఈ డివి ప్రసాద్ బాబు, ముండ్లమూరు ఏఈ కే ఇమ్మానియేల్ బాబు, దర్శి రూరల్ ఏఈ బి వేణు గోపాల్, కురిచేడు ఏఈ సుబ్బారెడ్డి ముళ్ళమూరు ఎల్ఐ ఎస్ సాంబయ్య, లైన్ మాన్‌లో జేఎల్ఎంలు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ బీమా క్లైమ్ త్వరితగతిన పరిష్కరించాలి

విశాలాంధ్ర-కనిగిరి : వైయస్సార్ బీమా పథకంలో కుటుంబ యజమాని చనిపోతే క్లైమ్లను త్రికతంగా పరిష్కరించాలని డి ఆర్ డి ఏ పిడి తేళ్ళ రవికుమార్ అన్నారు. శుక్రవారం కనిగిరి ఎంపీడీవో కార్యాలయంలో కనిగిరి డివిజన్ సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్లు, వార్డ్ వెల్ఫేర్ డెవలప్మెంట్ సెక్రటరీలకు వర్క్ షాప్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కుటుంబ యజమాని చనిపోతే 24 గంటల్లోపు రిజిస్టర్లు నమోదు చేసుకొని మట్టి ఖర్చులకు తక్షణమే పదివేల రూపాయలు నామినేనికి ఇవ్వాలన్నారు. భీమా విషయంలో అలసత్వం వహిస్తే శాఖా పరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. జగనన్న తోడు జగనన్న చేయూత సంక్షేమ పథకాల పైన రివ్యూ నిర్వహించారు. ఎంపీపీ దంతులూరి ప్రకాశం జెడ్పిటిసి మడతల కస్తూరి రెడ్డి డిఎల్‌పిఓ వివిఎస్ సాయికుమార్ ఎంపీడీవో మల్లికార్జునరావు కృష్ణకుమారి పాల్గొన్నారు.

బాబు టెంట్ సప్లయర్స్ యూనిట్ ప్రారంభించిన పీడీ రవికుమార్

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలంలోని చౌటుపల్లి గ్రామంలో ప్రధానమంత్రి ఎంప్లాయిమెంట్ గ్యారంటీ స్కీం కింద వైఎస్సార్ క్రాంతి పదం వారి ఆధ్వర్యంలో యూనియన్ బ్యాంక్ వారి ఆర్థిక సహాయంతో ఐదు లక్షల బాబు టెంట్ సప్లయర్స్ యూనిట్ను జిల్లా వైయస్సార్ క్రాంతి పదం పిడి టి రవికుమార్ గురువారం ప్రారంభించారు. రవికుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికంగా అన్ని రంగాల్లో ముందుండాలన్నారు తీసుకున్న రుణాలను సక్రమంగా చెల్లిస్తూ అభివృద్ధి చెందుతూ మరొకరికి ఉపయోగకరంగా ఉండాలన్నారు. యూనియన్ బ్యాంక్ మేనేజర్ బి.శ్రీనివాసరావు మాట్లాడుతూ తీసుకున్న రుణాలను క్రమం తప్పకుండా చెల్లించాలని ఇటువంటి పెద్ద యూనిట్లను అవసరమైన వారికి బ్యాంకు ద్వారా రుణాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్య క్రమంలో మార్కాపురం ఏరియా కోఆర్డినేటర్ సుధాకర్ జిల్లా బ్యాంకు లింకేజీ యాంకర్ పర్సన్ సుబ్బారావు ఐపిడిపీఎం కృపారావు ఏపీఎం గోపాలకృష్ణ సీసీలు ఎర్రా రామయ్య రాజయ్య వివో ఏలు మహిళా సంఘాల సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వైఎస్సార్ క్రాంతి పదం కార్యక్రమాలపై సమీక్ష

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండల కేంద్రమైన కొనకనమిట్లలోని వైయస్సార్ క్రాంతి పదం కార్యాలయంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆదేశాల మేరకు ఏరియా కోఆర్డినేటర్ సుధాకర్ ఆధ్వర్యంలో గురువారం వైయస్సార్ క్రాంతి పదం కార్యక్రమాలపై సమీక్ష కార్యక్రమం నిర్వహించారు. బ్యాంకు లింకేజీ బ్యాంకు రుణాలు 0 వడ్డీ శ్రీనిధి జగనన్న తోడు తదితర పథకాలపై ఐబీడీపీఎం కృపారావు బ్యాంకు లింకేజీ యాంకర్ పర్సన్ సుబ్బారావు సమీక్షించారు. ఏపిఎం గోపాలకృష్ణ శ్రీనిధి మేనేజర్ సులోచన ఎల్‌సి నాగభూషణం సీసీలు ఎర్రా రాజయ్య రామయ్య సురభయ్య వెంకటరెడ్డి మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు అకౌంటెంట్ నాగమణి వివోఏలు పాల్గొన్నారు.

నేడు అష్టావధానం

విశాలాంధ్ర - చీరాల రూరల్ : సాహిత్య సాంస్కృతిక సేవాసంస్థ సహజ సాహితి ఆధ్వర్యంలో చీరాల సంతబజారులో ఉన్న శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ ప్రాంగణంలో అష్టావధానం కార్యక్రమం జరుపనున్నట్లు సంస్థ అధ్య క్షులు పదలి రాధాకృష్ణ శుక్రవారం తెలిపారు. శనివారం సాయంత్రం జరిగే ఈ కార్యక్రమంలో చీమకుర్తికి చెందిన ఇలపావులూరి శేష శ్రీధర శర్మ అష్టావధానం చేస్తారని, సభా సంచా లకులుగా అప్పాజోస్యుల సత్య నారాయణ వ్యవహరిస్తారని తెలిపారు.

గృహ ప్రవేశాల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలి

కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్

విశాలాంధ్ర-చీమకుర్తి : జగనన్న కాలనీలలో పండుగ వాతావరణంలో గృహ ప్రవేశాల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన చీమకుర్తిలోని కె.వి.పాలెం జగనన్న కాలనీ హౌసింగ్ లే అవుట్ను సందర్శించారు. ఇళ్ల నిర్మాణాలు పూర్తి, ఇతర పనుల పురోగతిని ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జగనన్న కాలనీలలో ఈ నెల 30న రాష్ట్ర వ్యాప్తంగా 5 లక్షల ఇళ్లకు గృహప్రవేశ కార్యక్రమాలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఇందులో భాగంగా జిల్లా స్థాయిలో ప్రజా ప్రతినిధుల సమక్షంలో ఈ కార్యక్రమాన్ని చీమకుర్తిలోని కె.వి.పాలెం జగనన్న కాలనీలో చేపట్టాలని నిర్ణయించామన్నారు. ఈ లేఅవుట్లో మొత్తం 576 మందికి ఇళ్లు మంజూరు చేశామన్నారు. వీరిలో 282 మంది ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసినట్లు ఆయన చెప్పారు. ఈ లేఅవుట్లో పెండింగ్‌లో ఉన్న ఇతర మౌలిక వసతులను కూడా ఈ నెలాఖరులోపు పూర్తి చేయాలని, మిగతా ఇళ్ల నిర్మాణాలు కూడా వేగవంతమయ్యేలా పర్యవేక్షించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కాలనీకి స్వాగత ద్వారం పనులు పూర్తి చేయాలని, శాశ్వత ప్రాతిపదికన నీరు, విద్యుత్ సదుపాయం కల్పించాలని చెప్పారు. మురుగు కాల్వలు నిర్మించేలోగా ప్రతి ఇంటిలోనూ ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకునేలా ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని ఇళ్ల లబ్ధిదారులకు ఇచ్చి ఆ దిశగా వారికి అవగాహన కల్పించాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన వెంట హౌసింగ్ పిడి పేరయ్య, పబ్లిక్ హెల్త్ ఈ.ఈ. అలీ, చీమకుర్తి మున్సిపల్ కమిషనర్ ఫజులుల్లా ఉన్నారు.

దర్శి మార్కెట్ యార్డ్ ఛైర్మన్‌గా షకీలా అమిన్ భాష నియామకం

ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన అమిన్ భాష

విశాలాంధ్ర-ముండ్లమూరు : దర్శి మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా షేక్ షకీలా అమిన్ బాష (మిల్లర్ బుజ్జి) ఎంపికైనట్లు ఉత్తర్వులు వచ్చినట్లు దర్శి ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ తెలిపారు. మండలంలోని వేముల గ్రామంలో నూతనంగా నిర్మించిన జగనన్న కాలనీలు పూర్తి చేసుకున్న గృహాలను శుక్రవారం ఆయన ప్రారంభించి ఈ విషయాన్ని ఆయన వెల్లడించారు. తమకు ఏఎంసీ చైర్మన్‌గా అవకాశం ఇవ్వడం పట్ల షేకు షకీలా అమిన్ భాష దంపతులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. పలువురు నూతన ఏఎంసీ చైర్మన్ పూలమాలలతో దుశ్యాలువతో అభినందించారు. ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ ను షేక్ షకీలా అమిన్ భాష దంపతులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుంకర సునీత బ్రహ్మానందరెడ్డి, జే సి ఎస్ మండల కన్వీనర్ మేడికొండ జయంతి, పసుపుగల్లు సొసైటీ అధ్యక్షులు కుమ్మిత వెంకటరెడ్డి, దర్శి వైసీపీ నాయకులు కుమ్మితంజిరెడ్డి, డీలరు గజ్జల రామ ముసలారెడ్డి, మోసిరెడ్డి, బైలడుగు కృష్ణ యాదవ్. పాలెపోగు డగ్లస్, తాళ్ల ఇంద్రసేనారెడ్డి, జమ్ముల గురవయ్య పాల్గొన్నారు.

ఉప ఎన్నికలకు భారీ బందోబస్తు

విశాలాంధ్ర-సింగరాయకొండ : మండలంలోని మూడు పంచాయతీల్లో జరగనున్న ఎన్నికలకు సంబంధించి బందోబస్తు ఏర్పాట్లు పకడ్బందీగా చేయనున్నట్లు సిఐ రంగనాథ్ పేర్కొన్నారు. మండలంలో సింగరాయకొండ మూలగుంటపాడు పాకల గ్రామాల్లో శని ఆదివారాల్లో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని తాసిల్దార్ ఉష ప్రకటన జారీ చేశారు. ఎన్నికలకు సంబంధించి బందోబస్తు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు సిఐ రంగనాథ్ తెలిపారు ఈ మేరకు శుక్రవారం ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న పోలీస్ సిబ్బందికి ఆయన తగిన సలహాలు సూచనలు అందజేశారు స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమంలో సింగరాయకొండ శ్రీరామ్ కూడా పాల్గొన్నారు.

కేంద్రీయ విద్యాలయంలో మెరుగైన ఫలితాలకు చర్యలు

- కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : కేంద్రీయ విద్యాలయంలో మరింత మెరుగైన ఫలితాలు సాధించేలా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ మరియు విద్యాలయ మేనేజ్ మెంట్ కమిటీ (వి.ఎం.సి) ఛైర్మన్ ఏ.ఎస్. దినేష్ కుమార్ చెప్పారు. శుక్రవారం స్థానిక భాగ్యనగర్లోని కేంద్రీయ విద్యాలయంలో -ఆయన అధ్యక్షతన వి.ఎం.సి. సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకడమిక్ మరియు మౌలిక సదుపాయాలపై ఈ సమావేశంలో సమీక్షించామన్నారు. విద్యాలయంలో అన్ని సబ్జెక్టులకు కలిపి సాధిస్తున్న సగటు మార్కులు 63 శాతంగా ఉన్నట్లు చెప్పారు. ఇంగ్లీష్, హిందీ, గణితంలో ఈ సగటు 50 శాతం కంటే తక్కువగా ఉన్నట్లు తెలిపారు. వీటిని మెరుగుపరిచి ఈ విద్యా సంవత్సరంలో ప్రతి సబ్జెక్టులోనూ విద్యార్థులందరూ కనీసం 60 శాతం మార్కులు సాధించేలా ప్రత్యేక శ్రద్ధ పెట్టి బోధించాలని ఉపాధ్యాయులను ఆదేశించామన్నారు. విద్యాలయానికి అవసరమైన ఇతర మౌలిక వసతులను కూడా కల్పిస్తామని కలెక్టర్ ప్రకటించారు. పాఠశాలకు అవసరమైన కంప్యూటర్లను ఒంగోలు ఎం.పి. శ్రీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి తన ఎం.పి. నిధులతో సమకూరుస్తానని చెప్పినట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు. పాఠశాల ప్రాంగణం ప్రక్కనే ఉన్న ఖాళీ స్థలాన్ని కూడా విద్యార్థులకు ఆట స్థలం కోసం కేటాయించడానికి పరిశీలిస్తామని కలెక్టర్ చెప్పారు. ఈ సమావేశంలో ప్రిన్సిపల్ బి.ఎస్.పి.రావు, రెడ్‌క్రాస్ జిల్లా చైర్మన్ పి. ప్రకాష్ బాబు, డి.ఎం. హెచ్.ఓ. ఎస్. రాజ్యలక్ష్మి, మున్సిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

విజయవాడ 'గ్రామీణ యువగళం' ఇన్‌చార్జిగా వేగేశన

విశాలాంధ్ర - బాపట్ల : ప్రజా సమస్యలు తెలుసుకొంటూ తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రతిష్టాత్మ కంగా నిర్వహిస్తున్న యువగళం పాదయాత్ర శనివారం ఉమ్మడి కృష్ణా జిల్లాలోకి ప్రవేశిస్తుంది. ఈనేపథ్యంలో బాపట్ల టీడీపీ ఇంచార్జీని విజయవాడ గ్రామీణ యువగళం ఇంచార్జీగా నియమిస్తూ పార్టీ కార్యాలయం శుక్రవారం ఉత్వర్వులు జారీ చేసింది. గన్నవరంలో జరిగే భారీ బహిరంగ సభకు వేగేశన ఇంచార్జీగా వ్యవహరించనున్నారు. నరేంద్ర వర్మ మాట్లాడుతూ నా మీద నమ్మకంతో టీడీపీ అధిష్టానం ఇచ్చిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తామన్నారు. విజయ వాడలో లోకేష్ యువగళం పాదయాత్ర అడ్డుకోవడానికి అధికార వైసీపీ పార్టీ నాయకులు అనేక అడ్డంకులు సృష్టిస్తున్నారని, ఫ్లెక్సీలు తొలగిస్తున్నారన్నారు.

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-మార్కాపురం టౌన్ : సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 373వ జయంతి వేడుకలు మార్కాపురం గౌడ సంఘ అధ్యక్షులు గజ్జ రమణ గౌడ్, ప్రధాన కార్యదర్శి దొంత లక్ష్మయ్య గౌడ్ మరియు కోశాధికారి కంచర్ల నాగార్జునగౌడ్ ఆధ్వర్యంలో స్థానిక సాయి తేజ నేత్ర వైద్యశాల నందు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలవేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మార్కాపురం గౌడ సంఘ గౌరవ అధ్యక్షులు రంగస్వామి గౌడ్ మాట్లాడుతూ పాపన్న గౌడ్ ఒక సామాన్య కల్లుగీత కార్మిక కుటుంబంలో జన్మించి ఢిల్లీ పీఠాన్ని గడగడలాడించిన తొలి తెలుగు తేజం. మొఘలుల పెత్తనాన్ని ధిక్కరించి ఔరంగజేబుకే ముచ్చమటలు పోయించిన పోరాట యోధుడు పేదల పాలిట పెన్నిధి సమ సమాజ స్థాపన కొరకు ప్రాణాలను పణంగా పెట్టిన వీరుడు ఈ విధంగా పాపన్న గౌడ్‌కి ఎంతో ఘన చరిత్ర ఉంది. గోల్కొండ కోటపై జెండా ఎగిరేయడమే లక్ష్యంగా తుది వరకు పోరాడిన పోరాటయోధుడు తొలి బహుజన చక్రవర్తి సర్వాయి పాపన్న గౌడ్. అలాగే బహుజనులకే రాజ్యాధికారం దక్కాలని మొదట12 మంది బహుజనులతో మొదలైన ఆయన సైన్యం 12 వేలకు చేరింది. దొరల మరియు జమీందారు వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాటం చేసి స్థానికంగా ప్రజలను బాగా పీడిస్తున్నటువంటి భూస్వాములపై దాడులు చేసి వాళ్ల దగ్గర ఉన్నటువంటి వేల ఎకరాల భూమిని, ఆస్తుల్ని స్వాధీనం చేసుకొని పేదలకు పంచిపెట్టేవాడు. మిగతా సొమ్మును కోటల నిర్మాణానికి ఉపయోగించేవాడు. ఒకపక్క శ్రామికుల హక్కుల కోసం పోరాటం చేస్తూ మరోవైపు మొగల్ ల కు వ్యతిరేకంగా పోరాటం చేస్తూ 1707 లో ఔరంగజేబు మరణం తర్వాత గోల్కొండ రాజ్యంలో అస్తవ్యస్తమైన సమయంలో పాపన్న మరింత విజృంభించి భువనగిరి కోట తో సహా అనేక ప్రాంతాలను స్వాధీనం చేసుకున్నాడు. ఔరంగా జేబు తర్వాత బహదూర్ షా మొగల్ చక్రవర్తి అయ్యాడు. సర్వాయి పాపన్నను నిలవరించలేము అని తెలుసుకున్నాడు. బహదూర్ షా సర్వాయి పాపన్న గౌడ్‌ని గోల్కొండ దర్బార్ కు ఆహ్వానించి ప్రభు హోదాని ఇచ్చాడు. ఆనాడు ఒక భారతీయ సామాజిక చరిత్రలో ఒక కళ్ళు గీసే కార్మికుడు (బహుజనుడు) ప్రభు హోదా పొందడం అనేది పాపన్నతోనే మొదలైంది. కేంబ్రిడ్జి వర్సిటీలో పాపన్న గౌడ్ చరిత్ర ఆయన చిత్రపటంతో చాలా గొప్పగా రాశారు చత్రపతి శివాజీ సమకాలికుడని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ని కొనియాడారు. మనమందరం కూడా సర్వాయి పాపన్న గౌడ్‌ని ఆదర్శంగా తీసుకొని బీసీల రాజ్యాధికారం కోసం ప్రయత్నం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం గౌడ సంఘ గౌరవ సలహాదారులు బత్తిన శ్రీనివాసరావు గౌడ్, సహాయ కార్యదర్శి కంచర్ల చెన్న కృష్ణ గౌడ్, ఉపాధ్యక్షులు గుండ్ల వెంకటేశ్వర్లు గౌడ్, కార్యవర్గ సభ్యులు వడ్డేంగుంట్ల రమేష్ గౌడ్ మరియు సాయి చైతన్య గౌడ్, కృష్ణ గౌడ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

సేవా దృక్పథంతో పనిచేయాలి

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : ప్రభుత్వ సర్వీసులలో ఉన్న వారు చిత్తశుద్ధితో, సేవా దృక్పథంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ చెప్పారు. ఏ.పి.పి.ఎస్.సి. ద్వారా జూనియర్ అసిస్టెంట్, కంప్యూటర్ అసిస్టెంట్ వంటి గ్రూప్-4 ఉద్యోగాలకు ఎంపికైన 52 మందికి శుక్రవారం ఆయన కలెక్టరేట్లోని స్పందన హాలులో నియామక పత్రాలను అదించి అభినందించారు. కలెక్టర్ మాట్లాడుతూ పోటీ పరీక్షలలో నెగ్గి ప్రభుత్వ ఉద్యోగులుగా ఎంపికైన యువత విధుల నిర్వహణలోనూ అదే స్ఫూర్తితో పనిచేయాలని వారికి దిశా నిర్దేశం చేశారు. సాంకేతిక పరిజ్ఞానంపైనా, కేటాయించిన విధులపైనా అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె.శ్రీనివాసులు, డి.ఆర్.ఓ ఆర్. శ్రీలత పాల్గొన్నారు.

ఆటో బోల్తా ఒకరికి గాయాలు

విశాలాంధ్ర - బల్లికురవ : మండల పరిధిలోని కొత్తపాలెం గ్రామం పోలేరమ్మ గుడి వద్ద శుక్రవారం సాయంత్రం గ్రానైట్ రాళ్లతో అద్దంకివైపు నుంచి బల్లికురవ వైపు వస్తున్న ఏపీ39యువి 6863 అశోక్ లేలాండ్ ఎనక టైర్ పగలడంతో ఒక్కసారిగా పల్టీకొట్టింది. ఈ ఘటనలో డ్రైవర్ షేక్ రఫీకి గాయలవడంతో స్థానికులు గుంటుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకువెళ్లారు. ఘటన స్థలానికి పోలీసులు చేరు కొని ట్రాఫిక్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకున్నారు.

బాల్య వివాహాలను ఆపండి -బాలల హక్కులను కాపాడండి

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : బాల్య వివాహాలను ఆపి బాలల హక్కులు కాపాడాలని ప్రకాశం జిల్లా ఎస్‌బిసిసి కోఆర్డినేటర్ కిరణ్ కుమార్ అన్నారు. శుక్రవారం ప్రకాశం జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, జిల్లా ఎస్‌పి మల్లిక గర్గ్ ఆదేశాల మేరకు ప్రకాశం జిల్లా ఎస్‌బిసిసి సెల్, మండల న్యాయ సేవాధికార సంస్థ గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హనుమంతునిపాడు మండల పరిధిలోని ముప్పాళ్ళపాడు గ్రామంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల నందు విద్యార్థులకు, గ్రామ సచివాలయంలో గ్రామస్తులకు బాల్య వివాహాల నిషేధంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎస్‌బిసిసి జిల్లా కోఆర్డినేటర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ 18 సంవత్సరాల కంటే తక్కువ వయసున్న బాలిక మరియు 21 సంవత్సరాల కంటే తక్కువ వయసున్న బాలుడి పెళ్లిళ్లను బాల్య వివాహ నిషేధ చట్టం, 2006 నిషేధిస్తుందని తెలిపారు. ఈ శ్రావణ మాసంలో పెళ్లి ముహూర్తాలు ఎక్కువగా ఉండడంతో బాల్య వివాహాలు జరుగుతాయేమో అనే ఉద్దేశంతో ముందుగానే గ్రామాలలో బాల్యవివాహాల నిషేధంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని బాల్యవివాహాల నిషేధ చట్టమును ఉల్లంఘించి బాల్య వివాహాలు జరిపిన ట్లైతే ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరించిన వారికి చట్ట ప్రకారం జైలు శిక్షలు విధిస్తారని అన్నారు. బాల్య వివాహాలతో చెడు ప్రభావాలు తీవ్రమైన ఆరోగ్య ప్రమాదాలు, హెచ్‌ఐవి, రక్తహీనత, స్త్రీ జననేంద్రియ సమస్యలు ఏర్పడతాయని 15 నుంచి 19 సంవత్సరాల వయస్సులో గర్భం బాలికలలో మరణం లేక వైకల్యం ఒక ప్రధాన కారణం అవుతుందని అమ్మాయిల విద్యా సాంఘిక, ఆర్థిక వృద్ధి ఆగిపోతుందని అవగాహన కలిగించారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు సమాచారం అందినట్లయితే టోల్ ఫ్రీ నెంబర్ 112 సమాచారం అందించాలని తెలిపారు. సమాచారం అందించిన వారి వివరములు గోప్యంగా ఉంచుతారని తెలియజేస్తూ తప్పనిసరి వివాహన చట్టం, ఫోక్సో చట్టంపై అవగాహన కలిగించారు. పాఠశాల ఉపాధ్యాయులు, మహిళా పోలీస్ కె. వెంకటే శ్వరమ్మ, ఆరోగ్యశాఖ ఎం ఎల్ హెచ్ పి ఎస్.కె బాజీ సాహెబ్, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ చైర్మన్ ప్రవీణ్ కుమార్, ఎస్‌బిసిసి జిల్లా సభ్యులు ఉన్నారు.

వృత్తి పట్ల అంకితభావంతో పనిచేయాలి

విశాలాంధ్ర-అద్దంకి : వృత్తి పట్ల అంకితభావంతో పనిచేయడం ద్వారా ప్రజల అభిమానాన్ని, అధికారుల మన్ననలు పొందడమే కాకుండా జీవితాన్ని సార్థకం చేసుకోవచ్చునని తహశీల్దార్ జివి,సుబ్బారెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక గీతామందిరంలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా ఉత్తమ సేవా పురస్కార గ్రహీతలకు అభినందన సభ జరిగింది. కార్యక్రమానికి విశిష్ట అతిధిగా హాజరైన పశువైద్యాధికారి మోహనరావు పురస్కార గ్రహీతల సేవలను, రోటరీ సేవలను కొనియాడారు. ప్రభుత్వ సంస్థలు, రోటరీ కలసి ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టవచ్చునని, నేడు సమాజం రోటరీ వైపు చూస్తున్నదని వీరవల్లి రుద్రయ్య అన్నారు.

దర్శి మార్కెట్ యార్డ్ ఛైర్మన్‌గా షకీలా

వైస్ ఛైర్మన్‌గా కె.గంగయ్య

విశాలాంధ్ర-దర్శి : దర్శి మార్కెటింగ్ యార్డ్ చైర్ పర్సన్‌గా నియోజకవర్గం వైకాపా నాయకులు మిల్లర్ బుజ్జి సతి మణి షేక్ షకీలా, వైస్ చైర్మన్‌గా కురిచేడు మండలంలోని గంగ దొనకొండకు చెందిన కందే గంగయ్యను వైస్ చైర్మన్‌గా నియమించినట్లు ఎమెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ తెలిపారు. సభ్యులుగా భవనం మురళీ కష్ణారెడ్డి, చెన్నంశెట్టి శ్రీనివాసరావు, అబ్బు నరసమ్మ, అడ్డగిరి వెంకట నారాయణ, ఆడు సుమల్లి రాజ్యం, సాగం రోశమ్మ, లావునూరి సుబ్బులు, షేక్ రసూల్ బాషా, దాసరి ఏలీయా, ముక్తిపూడి జామిమా, దేవరకొండ వెంకటేశ్వర్లు, గంజి వెంకటేశ్వరరెడ్డి, షేక్ నసీమాలను డైరెక్టర్‌గా నియమించి నట్లు ఎమెల్యే తెలిపారు. మార్కెట్ యార్డ్ గౌరవ అధ్యక్షులుగా స్థానిక ఎమెల్యే మద్దిశెట్టి వేణు గోపాల్ ఉంటారు. త్వరలోనే ప్రమాణ స్వీకార కార్యక్రమం ఉంటుంది అని ఎమెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ అన్నారు.

ఫోక్సో కేసు నమోదు.. విచారణ చేస్తాం

ట్రైనీ ఎస్పీ, అంకితా సురానా, డీఎస్పీ వీరరాఘవరెడ్డి

విశాలాంధ్ర-పుల్లలచెరువు : పుల్లలచెరువు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన సంఘటనలో విద్యార్థినిల తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పాఠశాలలో పనిచేసే ఇంగ్లీష్, పిఈటీ ఉపాధ్యాయులు రామకృష్ణ, బాలు నాయక్‌లపై ఫోక్సో కేసు నమోదు చేసినట్లు ట్రైనీ ఎస్పీ అంకితా సురానా, డిఎస్పీ వీరరాఘవరెడ్డి శుక్రవారం విలేకరులకు తెలిపారు. ఈ కేసుపై విచారణ జరుపుతామని వారు తెలిపారు. ఈ సంఘటనపై ఉపాధ్యాయులను, గ్రామస్తులను విచారించామని చిన్న, చిన్న పొరపాట్ల వల్ల జరిగిందని వారు తెలిపారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల మధ్య వచ్చిన సమస్యలేనని, పాఠశాలలో చదువు బాగా చెపుతారని, భోజనం బావుంటుందని పిల్లల తల్లిదండ్రులు, గ్రామస్థులు తెలిపారని వారన్నారు. విచారణ జరుగుతుందనివారు తెలిపారు.

సీఎం చిత్రపటానికి కాంట్రాక్ట్ అధ్యాపకుల పాలాభిషేకం

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేసేందుకు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తీసుకున్న నిర్ణయానికి హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం కాంట్రాక్ట్ అధ్యాపకులు సీఎం వైఎస్ జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంట్రాక్ట్ ఉద్యోగులకు సంబంధించి ఇబ్బందికరంగా ఉన్న 5 సంవత్సరాల నిబంధనలు తొలగించి 2014 జూన్ 2వ తేదీ నాటికి పనిచేసే అందరు కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని కోరుతూ కాంట్రాక్ట్ ఉద్యోగుల జేఏసీ వివిధ కార్యచరణలతో సమస్యలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లడంతో సానుకూలంగా స్పందించి సమస్యలను పరిశీలించి మిగిలిపోయిన వారందరికీ రెగ్యులైజేషన్ పరిధిలోకి తీసుకు రావడానికి తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమన్నారు. తమ కుటుంబాలు ముఖ్యమంత్రికి జీవి తాంతం రుణపడి ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ అధ్యాపకులు హసీనా ముబీన్, జీ.ధనలక్ష్మి, బి.సుతిచనా రాణి, జి.మాధవి,ఎం.లక్ష్మి, ఎన్.కృష్ణవేణి, బి.శివ నాగ రాజు, షేక్ మహబూబ్, పి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

జీతాల కోసం ధర్నా

విశాలాంధ్ర - చీరాల రూరల్ : వాడరేవు పంచాయితీలో పనిచేస్తున్న కార్మికులు తమకు 14 నెలలుగా జీతాలు ఇవ్వడం లేదని బకాయిలు వెంటనే చెల్లించాలని కోరుతూ చీరాల మండల పరిషత్ కార్యాలయం వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియూ నాయకులు వసంత రావు మాట్లాడుతూ సంవత్సరం పైగా కార్మికులకు జీతాలు చెల్లించకపోతే జీవనాన్ని ఎలా సాగించాలన్నారు. కార్మికులు పాల్గొన్నారు.

కొత్తపేటలో మాజీమంత్రి పాలేటి ఆత్మీయ సమావేశం

విశాలాంధ్ర - వేటపాలెం : మండలంలోని కొత్తపేట పంచాయతీలోని సంపత్ నగర్‌లో మాజీమంత్రి డాక్టర్ పాలేటి రామారావు కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో నన్ను ఆశీర్వదించాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు కార్యకర్తలు మాట్లాడుతూ మీరు శాసనసభ్యుడుగా పనిచేసిన సమయంలో సంపత్ నగర్ గ్రామంలో ఇళ్లకు ఓటిఎస్ పథకం ద్వారా ఇళ్ల పట్టాలు ఇప్పించడం జరిగిందని అన్నారు. సంపత్ నగర్ గ్రామంలో అంతర్గత రోడ్ల నిర్మాణం చేపట్టారన్నారు. బైపాస్ నిర్మాణం చేపట్టడం ద్వారా సంపత్ నగర్ గ్రామంలో ఇళ్లకు మంచి ధరలు వచ్చాయన్నారు. అనేకమంది వృద్ధులకు, వితంతువులకు పింఛన్లు మంజూరు చేయించారన్నారు రానున్న ఎన్నికలలో మేమందరం మీ వెంటే నడుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కటకం శ్రీనివాసరావు, షేక్ హుమాయున్ భాష, షేక్ అమిరుద్దీన్, షేక్ గౌస్ బాబు, షేక్ కరీముల్లా, జిలాని, మారు బోయిన శ్రీనివాసరావు, గోపీచంద్ పాల్గొన్నారు,

అర్చకులు పేర్లు నమోదు చేయించుకోవాలి

విశాలాంధ్ర - వేమూరు : దేవాదాయశాఖలో ఇనాం భూములు కలిగి వంశపారంపర్య అర్చకులుగా పనిచేస్తున్న అర్చకులు ప్రతి ఒక్కరు వారి పేర్లను వెంటనే 43 రిజిస్టర్లో నమోదు చేయించుకోవాలని ఉమ్మడి గుంటూరు జిల్లా అర్చక సమాఖ్య ప్రధాన కార్యదర్శి,బాపట్ల జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ మేడూరు శ్రీనివాసమూర్తి తెలిపారు. శుక్రవారం వేమూరులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ 43 రిజిస్టర్‌లో పేర్లు నమోదు కాని వంశపారంపర్య అర్చకులు తక్షణమే జిల్లా సహాయ కమిషనర్‌కు అర్జీ దాఖలు చేసుకోవాలన్నారు. ఆయా ఆలయాల పరిధిలోని అర్చక భాగస్తులందరూ కలసి దరఖాస్తును అందించాలన్నారు. రిజిస్టర్‌లో పేరు నమోదయి ఉంటేనే అర్చక వెల్ఫేర్ స్కీములోని ఉపయోగాలతోపాటు రైతు భరోసా వర్తిస్తుంది. రెవెన్యూ రికార్డులలో సంబంధిత అర్చకుని పేరు కూడా నమోదు చేయడం జరుగుతుందన్నారు.